## మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఎన్‌డిఎస్‌ఎతో విచారణ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఎ)తో విచారణ జరిపిస్తామని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఉత్తమ్ 'మీడియాతో చిట్‌చాట్' చేస్తూ కెసిఆర్ అన్ని విషయాల్లో అనుభవజ్ఞుడనీ, ఆయన లాగా తాము కాదన్నారు. అందుకే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సలహా అడుగుతున్నామని చెప్పారు. మేడిగడ్డ సంఘటనపై కెసిఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల అంచనాలను అడ్డగోలుగా పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీతో స్వల్పకాలిక అప్పులు తెచ్చారని గుర్తు చేశారు.


**IN THE COURT OF THE 3rd. ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA**

**O.S.No.500/2019**

Between:
Manukonda Adinarayana Reddy and Another ... Plaintiff
AND
Pathan Nazimunni and others .... Defendants

To,
1. Uppa Venkateswara Rao, S/o. Guravaiah, R/o. D.No.4-2-35, Community Hall Street, Anjaneya Vagu, Vijayawada-1, D2.
2. Kallepalli Pavankumar Varma, S/o. Ramachandra Rao, R/o. D.No.8-3-229/D/44B, Flat No. 101, Jubli Hills Road, Hyderabad. D4.

పై నెంబరు దావాలోని 2 మరియు 4 ప్రతివాదులు అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-02-2024న ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

**/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///**
**వాయిదా తేదీ: 26-02-2024**

**కునుకు రాజశేఖర్,** న్యాయవాది
కునుకు గంగయ్య వీధి, గాంధీనగరం, విజయవాడ-3.



**IN THE COURT OF THE 3rd. ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA**

**I.A.No.215/ 2019 in O.S.No.500/2019**

Between:
Manukonda Adinarayana Reddy and Another ... Petitioner / Plaintiff
AND
Pathan Nazimunni and others .... Respondents / Defendants

To,
1. Uppa Venkateswara Rao, S/o. Guravaiah, R/o. D.No.4-2-35, Community Hall Street, Anjaneya Vagu, Vijayawada-1, R2/D2.
2. Kallepalli Pavankumar Varma, S/o. Ramachandra Rao, R/o. D.No.8-3-229/D/44B, Flat No. 101, Jubli Hills Road, Hyderabad. R4/D4.

పై నెంబరు పిటిషన్ / దావాలోని 2 మరియు 4 రెస్పాండెంట్లు / ప్రతివాదులు అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు నోటీసులు, సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-02-2024న ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ / దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

**/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///**
**వాయిదా తేదీ: 26-02-2024**

**కునుకు రాజశేఖర్,** న్యాయవాది
కునుకు గంగయ్య వీధి, గాంధీనగరం, విజయవాడ-3.



**IN THE COURT OF THE 3rd. ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA**

**I.A.No.214/ 2019 in O.S.No.500/2019**

Between:
Manukonda Adinarayana Reddy and Another ... Petitioner / Plaintiff
AND
Pathan Nazimunni and others .... Respondents / Defendants

To,
1. Uppa Venkateswara Rao, S/o. Guravaiah, R/o. D.No.4-2-35, Community Hall Street, Anjaneya Vagu, Vijayawada-1, R2/D2.
2. Kallepalli Pavankumar Varma, S/o. Ramachandra Rao, R/o. D.No.8-3-229/D/44B, Flat No. 101, Jubli Hills Road, Hyderabad. R4/D4.

పై నెంబరు పిటిషన్ / దావాలోని 2 మరియు 4 రెస్పాండెంట్లు / ప్రతివాదులు అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు నోటీసులు, సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-02-2024న ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ / దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

**/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///**
**వాయిదా తేదీ: 26-02-2024**

**కునుకు రాజశేఖర్,** న్యాయవాది
కునుకు గంగయ్య వీధి, గాంధీనగరం, విజయవాడ-3.



**IN THE COURT OF THE 3rd. ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA**

**I.A.No.213/ 2019 in O.S.No.500/2019**

Between:
Manukonda Adinarayana Reddy and Another ... Petitioner / Plaintiff
AND
Pathan Nazimunni and others .... Respondents / Defendants

To,
1. Uppa Venkateswara Rao, S/o. Guravaiah, R/o. D.No.4-2-35, Community Hall Street, Anjaneya Vagu, Vijayawada-1, R2/D2.
2. Kallepalli Pavankumar Varma, S/o. Ramachandra Rao, R/o. D.No.8-3-229/D/44B, Flat No. 101, Jubli Hills Road, Hyderabad. R4/D4.

పై నెంబరు పిటిషన్ / దావాలోని 2 మరియు 4 రెస్పాండెంట్లు / ప్రతివాదులు అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు నోటీసులు, సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-02-2024న ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ / దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

**/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///**
**వాయిదా తేదీ: 26-02-2024**

**కునుకు రాజశేఖర్,** న్యాయవాది
కునుకు గంగయ్య వీధి, గాంధీనగరం, విజయవాడ-3.


# ప్రగల్భాలొద్దు..చర్చకు రండి

- కాళేశ్వరం, గోదావరి జలాలపై వాస్తవాలు తేలాలి
- చచ్చిన పామును మేమెందుకు చంపుతాం
- మాజీ సిఎం కెసిఆర్‌నుద్దేశించి సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కాళేశ్వరం ప్రాజెక్టులపైనా, గోదావరి నదీ జలాలపైనా చర్చించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ, బిఆర్‌ఎస్‌ఎల్‌పి నేత, మాజీ సిఎం కెసిఆర్ ప్రగల్భాలు మాని సభలో చర్చకు రావాలని సిఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. గురువారం శాసనసభలో బడ్జెట్ చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. గోదావరి నదిపై నిర్మించిన కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్ల, పంపు హౌజ్‌ల విషయంలో చాలా విషయాలపైనా వాస్తవాల ప్రాతిపదిక చర్చ జరిగేలా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని కోరారు. తెలంగాణ సమాజం, రైతులు, ప్రజల పట్ల గౌరవం ఉంటే ప్రధాన ప్రతిపక్షం తమ ఆహ్వానాన్ని మన్నించి మేడిగడ్డకు వస్తే బాగుండేదన్నారు. సభ్యులమంతా ప్రాజెక్టులను పరిశీలించి అక్కడ జరిగిన నష్టాన్ని, రైతులకు వచ్చిన కష్టాన్ని అర్థం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపే అవకాశాన్ని బిఆర్‌ఎస్ వదులుకున్నదన్నారు. మేడిగడ్డకు రాకపోనూ కొత్తగా వచ్చిన తమ ప్రభుత్వమే ఏదో తప్పు చేసినట్టు చిత్రీకరించే ప్రయత్నం జరుగుతున్నదని విమర్శించారు. 'మాజీ ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ నల్లగొండలో మాట్లాడిన భాషపై సభలో చర్చిద్దామన్నారు. మేడిగడ్డ మేడిపండులా కుంగిపోతే మేడిగడ్డలో నీళ్ల నింపడానికి అవకాశం ఉంటుందా? గతంలో హరీశ్‌రావు, కెసిఆర్ సాగునీటి పారుదల శాఖ మంత్రులుగా పనిచేశారు కదా? ఇప్పుడు వారికే పెత్తనం ఇస్తాం. వాళ్లనే చేయమనండి. అక్కడ నీళ్లు ఎలా నింపుతారో? మేడిగడ్డ నుంచి అన్నారంలో ఏ విధంగా ఎత్తిపోస్తరో? అన్నారం నుంచి సుందిళ్లలో ఏ విధంగా ఎత్తి పోస్తోరో? బాధ్యతను వాళ్లను తీసుకోమనండి. కుంగిపోయి కుప్పకూలిపోయే పరిస్థితి ఉంటే నీళ్లు నింపడానికి ఏమాత్రం అవకాశం లేదు. 94 వేల కోట్ల రూపాయలు వృథాఅయిపోయి, ప్రాజెక్టుకు అక్కరకు రాకుండా పోయింది అని సిఎం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చకు రావాలని టిఆర్‌ఎస్‌ఎల్‌పి నేతను అడిగితే పారిపోయి ఫామ్‌హౌజ్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కాళేశర్వంలో జరిగిన అవినీతి బయటపడుతుందనే కారణంతోనే భయపడి సభకు రావడం లేదని విమర్శించారు. కెసిఆర్‌ను తాము చంపుతామంటూ ప్రచారం చేస్తున్నారనీ, చచ్చిన పామును ఎవరైనా చంపుతారా? అని ప్రశ్నించారు. మొన్నటి ఎన్నికలలో ఆ పామును ప్రజలు చేతితో కాకుండా కట్టెతో కొట్టి చంపారని అన్నారు. దాన్ని తట్టుకోలేక సానుభూతి కోసం వీల్‌చైర్, వీధి నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. నిజాయితీ ఉంటే మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుపై చర్చకు రావాలని కెసిఆర్‌కు సవాల్ విసిరారు. సాగునీటి ప్రాజెక్టులపై శ్వేతపత్రం పెట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కాళేశ్వరం మీదనే ప్రత్యేక చర్చ అంటారా? సమయం ఇవ్వండి' అని స్పీకర్‌ను కోరారు.

## బిఆర్‌ఎస్‌ను నిందించేందుకే ఈ బడ్జెట్

- కల్వకుంట్ల కవిత

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆత్మస్తుతి పరనిందలాగా ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గత ప్రభుత్వాన్ని నిందించడం కోసమే బడ్జెట్ పెట్టారని ఆరోపించారు. ఆరు గ్యారంటీలపై సరైన స్పష్టత లేదని చెప్పారు. ఆరు గ్యారెంటీలకు తగిన విధంగా బడ్జెట్ పెట్టలేదన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా తులం బంగారం ఇస్తామని చెప్పారనీ, ఇంత వరకు ఎక్కడా ఇవ్వలేదని చెప్పారు. బుధవారం శాసన మండలిలో బడ్జెట్‌పై చర్చలో ఆమె పాల్గొన్నారు. రాష్ట్రంలో కరెంటు కోతలు పెరిగాయని తెలిపారు. ఇచ్చిన వాగ్దానాల అమలుకు సాధ్యం కాని బడ్జెట్ పెట్టారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రతి రోజూ ప్రజలను సిఎం కలుస్తారని చెప్పి, ప్రజావాణి పెట్టామని చెప్పారు. ఒక్క రోజు మాత్రమే సిఎం ప్రజలకు కలిశారని గుర్తు చేశారు. ఆ తరువాత ఇద్దరు ముగ్గురు మంత్రులే ప్రజావాణిలో ఉన్నారనీ, చివరకు ఐఎఎస్‌లే ప్రజా వాణిలో ఉంటున్నారని గుర్తు చేశారు. ఆ కార్యక్రమాన్ని వింటామంటూ ఢిల్లీ వాణి వింటున్నారని ఎద్దేవా చేశారు. కౌన్సిల్ గౌరవ మర్యాదలను కించపరిచిన సిఎం తన మాటలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎటిఎంలా మారిందని విమర్శించారు. రాహుల్‌గాంధీ పాదయాత్రకు తెలంగాణ బస్సులు పెట్టారని కవిత ఆరోపించారు.

## మేడారం జాతరకు భారీగా విద్యుత్ వినియోగం

- 500 మంది సిబ్బంది పర్యవేక్షణ
- 25 మెగావాట్లు అవసరమని అధికారుల ప్రతిపాదన
- ఖర్చును భరిస్తున్న ఎన్‌పిడిసిఎల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మేడారం జాతరకు విద్యుత్ శాఖ పరిధిలో జరిగే పనులకు రూ.16.73 కోట్లు ఖర్చు కానున్నట్టు తెలుస్తోంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం రూ.3.76 కోట్లను కేటాయించినట్టు తెలిసింది. విద్యుత్ వినియోగం గత జాతర కంటే ఈసారి పెరగనుంది. ములుగు జిల్లా సమ్మక్క, సారలమ్మ తాడ్వాయి మండలంలోని మేడారంలో కొత్తూర్, సమ్మక్క సబ్ స్టేషన్‌లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటుతోపాటు ఇతర పనుల కోసం సంబంధిత శాఖ పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తోంది. మరో రూ.12.97 కోట్ల నిధులను ఎన్‌పిడిసిఎల్ భరిస్తుంది. నిరంతరాయంగా విద్యుత్ అందించడానికి 500 మంది సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. నెల రోజులుగా మేడారం జాతరకు ముందే ప్రజలు సందర్శించి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఇందుకుగాను 25 మెగావాట్ల విద్యుత్ అవసరమవుతుందని ఎన్‌పిడిసిఎల్ అధికారులు ప్రతిపాదించారు. గత జాతరలో 16 మెగావాట్ల విద్యుత్‌ను జాతరకు వినియోగించారు. ఈసారి విద్యుత్ అవసరాలు పెరగనున్నాయన్న అంచనాతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సంబంధిత శాఖాధికారులు 'ప్రజాశక్తి'కు తెలిపారు.

మేడారం జాతరలో ఎన్‌పిడిసిఎల్ ఇంజనీరింగ్ అధికారులతోపాటు సిబ్బంది సుమారు 500 మంది వరకు పనిచేస్తున్నారు. ఎన్‌పిడిసిఎల్ సిఎండితోపాటు నలుగురు సిజిఎంలు, 1 డైరెక్టర్, 2 ఛీఫ్ ఇంజనీర్లు, 4 ఎస్‌ఇలు, 20 మంది డిఇలు, 30 మంది ఎడిఇలు, సుమారు 50 మంది ఎఇలు, 70 మంది సబ్ ఇంజనీర్లు ఇతర ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది జాతరలో సేవలందించనున్నారు. నిరంతర విద్యుత్ అందించడానికి 230 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. గత జాతర కంటే 10 ట్రాన్స్‌ఫార్మర్లను పెంచారు. 315 కెవిఎ సామర్థ్యం కలిగిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు 4, 160 కెవిఎ సామర్థ్యం కలిగినవి 90, 100 కెవిఎ సామర్థ్యం కలిగినవి 105, సింగిల్ ఫేస్ 25 కెవిఎ సామర్థ్యం కలిగినవి 31 ఏర్పాటు చేస్తున్నారు. మేడారం జాతర అటవీప్రాంతంలో వుండటంతో గాలులకు కండక్టర్ ఒకదానికొకటి తగిలి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

**8 సెక్టార్‌లలో పని విభజన**

మేడారం జాతరలో మెరుగైన విద్యుత్ సరఫరాకు 8 సెక్టార్లను ఏర్పాటు చేసి పని విభజన చేశారు. ఒక్కో సెక్టార్‌కు 1 ఎఇ, 1 సబ్ ఇంజనీర్, ఒ అండ్ ఎం స్టాఫ్‌ను ఏర్పాటు చేశారు. జాతరలో ఏర్పాటు చేసుకున్న దుకాణా దారుల నుండి విద్యుత్ వినియోగానికి సంబంధించి ఆయా దుకాణాల లోడ్‌ను బట్టి రూ.1,500 నుంచి రూ.4,500 వసూలు చేస్తున్నారు.

# రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థిగా రేణుక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి పేరు ఖరారైంది. ఆమెతోపాటు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి అంజన్‌కుమార్ యాదవ్ కుమారుడు అనిల్‌కుమార్ యాదవ్‌ను తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థులుగా ఎఐసిసి బుధవారం ప్రకటించింది. బిఆర్‌ఎస్ పార్టీ నుంచి వద్దిరాజు రవిచంద్రకు మరోసారి అవకాశం దక్కింది. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 స్థానాలకు గాను 16 సీట్లను దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు రచిస్తోంది. దీనిలో ఖమ్మం కీలకమైన సీటు కావడంతో ఇక్కడున్న సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అధిష్టానం రాజ్యసభకు రేణుకాచౌదరిని అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలను దృష్టిలో పెట్టుకుని బిఆర్‌ఎస్ పార్టీ వద్దిరాజును ఎంపిక చేసి ఉండొచ్చని రాజకీయ వర్గాలు అంటున్నాయి. కాంగ్రెస్ పార్టీలో రేణుకాచౌదరితో పాటు రాజ్యసభ అభ్యర్థిత్వం కోసం పలువురు సీనియర్లు పోటీ పడ్డారు. ఒక దశలో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ సైతం తెలంగాణ నుంచి రాజ్యసభ లేదా లోక్‌సభకు పోటీ చేయాలనే డిమాండ్ ముందుకొచ్చింది. సీనియర్ నేతలు రేణుకాచౌదరి, మాజీ మంత్రులు జానారెడ్డి, చిన్నారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు పేర్లు ప్రముఖంగా వినిపించాయి. కాంగ్రెస్ అధిష్టానం సీనియార్టీతో పాటు పార్టీకి విధేయురాలిగా ఉంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పదికి తొమ్మిది స్థానాలు దక్కేందుకు తోడ్పడిన రేణుకాపై విశ్వాసం ఉంచినట్టు తెలుస్తోంది.

రేణుకాచౌదరి గతంలోనే ఉభయ సభలకు ప్రాతినిధ్యం వహించారు. కేంద్ర మంత్రిగానూ పనిచేసిన అనుభవం ఆమెకు ఉంది. రేణుకా 2012 నుంచి 2018 వరకు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 1999, 2004 లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి గెలిచారు. ఆ తర్వాత 2009, 2018 ఎన్నికల్లో ఓడిపోయారు. రాజకీయంగా అనేక ఒడిదుడుకులు ఎదురైనా రేణుకాచౌదరి మాత్రం 'ఫైర్‌బ్రాండ్'గా తన ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఆరోగ్యకార్డులివ్వాలి

- మండలిలో నర్సిరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.ఐదు లక్షల నుంచి రూ.పది లక్షలకు ప్రభుత్వం పెంచిందని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. అదే తరహాలో ఉద్యోగుల ఆరోగ్య పథకం పరిమితినీ రూ.పది లక్షలకు పెంచాలని కోరారు. బుధవారం శాసనమండలిలో ప్రత్యేక ప్రస్తావన కింద అంశంపై ఆయన మాట్లాడారు. గురుకులాలు, కెజిబివిలు, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి, ప్రభుత్వంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఏ రూపంలో పనిచేసినా వారికి ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**కెజిబివి, యుఆర్‌ఎస్, సమగ్రశిక్ష ఉద్యోగులకు టైంస్కేల్ ఇవ్వాలి**

రాష్ట్రంలో సమ్మిళిత అభివృద్ధి చేస్తామనీ, అందరికీ న్యాయం చేస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని నర్సిరెడ్డి చెప్పారు. భవిష్యత్తులో ఆ రకంగా పనిచేస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో కెజిబివి, యుఆర్‌ఎస్, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు రెగ్యులర్ వేతనాలివ్వడం సాధ్యం కాకుంటే మినిమం టైం స్కేల్‌ను వర్తింపచేయాలని కోరారు.

## విద్యా వ్యవస్థకు స్వతంత్ర ప్రతిపత్తి ఉండాలి

ప్రజాశక్తి - కల్చరల్

శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల వలే విద్యా వ్యవస్థ కూడా స్వతంత్ర ప్రతిపత్తితో ఉండాలని, స్వతంత్రం వచ్చిన అనంతరమూ బానిస చదువులు కొనసాగుతున్నాయని రిటైర్డ్ సివిల్ సర్వీస్ అధికారి డాక్టర్ సి ఉమామహేశ్వర రావు అన్నారు. 36వ జాతీయ పుస్తక ప్రదర్శనలో భాగంగా గద్దర్ ప్రాంగణంలోని రవ్వ శ్రీహరి వేదికపై తంగేడుకుంట హెబ్బర్ నాగేశ్వరరావు రచించిన విద్యకు విముక్తి సంపుటి సంవిత ప్రకాశన్ ప్రచురణల సంస్థ నిర్వహణలో ఉమా మహేశ్వరరావు ఆవిష్కరించి మాట్లాడారు. మెకాలే 1834లో ప్రవేశపెట్టిన విద్యావిధానం ఇప్పటికీ కొనసాగటం విచాకరమన్నారు. ఈ అంశాన్ని నాగేశ్వరరావు కూలంకుషంగా వివరించారన్నారు. విద్య విధానం దేశమంతా ఒకటి ఉండాలన్నారు. మాతృ భాష సంస్కృతం నేర్చుకునేందుకు ఓరియంటల్ కళాశాలల పని ఉండాలని ఇందుకు ప్రజల నుంచి స్పందన కావాలనీ అయన చెప్పారు.

## నిమ్స్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ నెల జరగనున్న 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో బుధవారం నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమ్స్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేసి వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. 16న ఇందిరాపార్క్ వద్ద జరగనున్న మహాధర్నాలో నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఎన్నికలకు ముందు బిజెపి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. విదేశాల్లో ఉన్న నల్ల డబ్బు తీసుకొచ్చి ఒక్కొక్కరి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామన్న వాగ్దానం ఏమైందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు చేసిన పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని చెప్పారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్, నిమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు ఎం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఇ నరసింహులు, జాయింట్ సెక్రటరీ వెంకటేష్, నిమ్స్ సిఐటియు, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎస్‌ఎస్‌జివిపి చారిటబుల్ ట్రస్ట్‌కు చెక్కును అందిస్తున్న తివారీ

## టాప్ కార్పొరేట్లతో ఎస్‌బిఐ ఎమ్‌డి భేటీ

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మేనేజింగ్ డైరెక్టర్ (కార్పొరేట్ బ్యాంకింగ్, సబ్సీడరీస్) అశ్వినీ కుమార్ తివారీ బుధవారం ఆ బ్యాంక్ హైదరాబాద్ సర్కిల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు టాప్ కార్పొరేట్ క్లయింట్లతో భేటీ అయ్యారు. పారిశ్రామిక వర్గాలకు బ్యాంక్ అందిస్తున్న సేవలపై వివరించారు. అనంతరం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్‌ఆర్)లో భాగంగా నగరంలోని శంకర గురుకుల్ వేద పాఠశాల (ఎస్‌ఎస్‌జివిపి) చారిటబుల్ ట్రస్ట్‌కు 41 కిలోవాట్ సోలార్ రూఫ్‌టాప్ గ్రిడ్‌ను ఏర్పాటు చేసుకోవడానికి రూ.18 లక్షల విలువ చేసే చెక్కును ఆ ట్రస్ట్ నిర్వాహకులకు అందజేశారు. శామీర్‌పేట్‌లోని ఆ పాఠశాలలో వేదాలు నేర్చుకునే 150 మంది విద్యార్థులు ఉన్నారని ఆ వర్గాలు తెలిపాయి.

## కారులో మంటలు.. భారీగా ట్రాఫిక్ జామ్

- పంజాగుట్ట ప్రధాన రహదారిపై ఘటన
- సాంకేతిక లోపమే కారణం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో కారులో మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పంజాగుట్ట ప్రధాన రహదారిపై ఖైరతాబాద్ వైపు నుంచి అమీర్‌పేట్ వైపు వెళ్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి క్షణాల వ్యవధిలో కారు మొత్తం వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు ఆర్పారు. అయితే, కారు అప్పటికే పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రధాన రహదారిపై ఈ ఘటన చోటుచేసుకోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. టాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి కారు బైక్‌ను ఢీకొట్టడంతో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ప్రాణం కోల్పోయారు. ఇందుకు సంబంధించి ఎస్‌ఐ దయాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలానికి చెందిన మహమ్మద్ సాదిక్ అలీ (40) చార్మినార్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి అతను పని ముగించుకుని నారాయణగూడ ఎక్సైజ్ ఎస్‌ఐ ఖాజావలీ మొయినుద్దీన్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై ఎల్‌బినగర్ నుంచి మలక్‌పేట్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎల్బీనగర్‌లో ఉన్న ప్రభుత్వ పెట్రోల్ బంక్ వద్ద ఎదురుగా కారు రాంగ్ రూట్‌లో వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది. దాంతో సాదిక్ అలీకి తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. ఖాజావలీ మొయినుద్దీన్ ఎల్బీనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కారు నడిపిన అరవింద్ అనే వ్యక్తికి సైతం తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## హోంగార్డు నవకిషోర్ కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

- మంత్రి కోమటిరెడ్డి డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అసెంబ్లీలో చెప్పాల్సిన విషయాలను సభకు రాకుండా డుమ్మాలు కొడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి బహిరంగ సభలు పెట్టి అమాయకుల ప్రాణాలు తీయడం మానుకోవాలని బిఆర్‌ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే కెసిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హితవు పలికారు. సభకు రావాలని ప్రతిరోజూ ఆహ్వానం పంపినా, కెసిఆర్ నుంచి స్పందన లేకపోవడం ఆయన దొరతనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ వైఖరిని ప్రజలంతా గమనిస్తున్నారనీ, తగిన సమయంలో వారే గట్టి బుద్ధి చెప్తారని ఆయన వాఖ్యానించారు. దేశంలోనే అత్యంత భారీగా రూ.900 కోట్ల ఫండ్ కలిగిన బిఆర్‌ఎస్ పార్టీ, నల్లగొండ వద్ద ఎమ్మెల్యే లాస్యా నందిత కారు కింద పడి చనిపోయిన హోంగార్డు నవకిషోర్ కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అవసరం లేకున్నా వందల కోట్లు ఖర్చుతో వేలాదిమందితో ఓ సభ పెట్టి అబద్ధాలు, అసత్యాలు చెప్పి ప్రజలను ఆగామాగం చేసేందుకు కుట్రలు చేయడం కెసిఆర్‌కు తగదని ఫైర్ అయ్యారు. అధికారం పోయినా బిఆర్‌ఎస్ నాయకులకు అహంకారం తగ్గలేదని గుర్తు చేశారు. వందలాది కార్లతో ర్యాలీలు పెట్టి ఓ నిరుపేద హోంగార్డు ప్రాణం తీయడం ఎంతవరకు సబబని నిలదీశారు. చనిపోయిన హోంగార్డుకు వ్యక్తిగతంగా రెండు లక్షల ఆర్థిక సహాయం చేసిన మంత్రి కోమటిరెడ్డి, ప్రభుత్వం తరపున ఆయన భార్యకు ఉద్యోగం, వారి పిల్లల చదువులు పూర్తయ్యే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.


**PUBLIC NOTICE**

The general public are hereby informed that, our client intents to purchase the below mentioned Schedule Property form its owner Sri Hanumantharayappa S/o late Patel Munishamaiah residing at Modiganahalli Village, Karahalli Bengaluru Rural District.

Any person/s having / asserting any right, title and interest or claim or intending to oppose the purchase in any manner may file written objections to the undersigned within seven (7) days from the date of publication of this notice with the documentary proof / evidence and thereafter, our client will proceed with the purchase of the Schedule Property as no claims.

**SCHEDULE PROPERTY**

All that piece and parcel of immovable property being an agriculture land bearing Survey No.15/4, measuring 11 Guntas, situated at Modiganahalli Village, Kundana Hobli, Devanahalli Taluk, Bengaluru Rural District, bounded on the:

East by : Land bearing Survey No.15/3
West by : Land baring Survey No.15/5
North by: Land bearing Survey No.14
South by: Road

Sd/-
**M/s. CAMBRIDGE LAW FIRM**
ADVOCATES & CONSULTANTS
17/3, Vishal Complex, Cambridge Road, Halasuru,
Bengaluru-560 008;
Ph.No.080 41134410;
Mob.No.+91 9845270415;
Email: mscambridgelawfirm@gmail.com
Dated: 09/02/2024 Bengaluru



**కోర్టు నోటీసు**
**విజయవాడ 4వ అడిషనల్ జిల్లా జడ్జి కమ్ ఫ్యామిలీ కోర్టువారి కోర్టులో**
**FCOP No. 1264/2023**

బిట్వీన్
1) జాస్తి విజయకుమార్
2) జాస్తి మంగసరోజ .... పిటీషనర్స్
అండ్
జాస్తి లోకేష్ తండ్రి : జాస్తి విజయకుమార్, ONPASSIVE TECHNOLOGIES PVT. LTD., Plot No. 21, Huda Techno Enclave, Madhapur, Hyderabad, Telangana State . ... రెస్పాండెంటు

పై నెంబరు మెయింటినెన్స్ పిటీషన్స్‌లో రెస్పాండెంటు హాజరు నిమిత్తం ది. 14-3-2024కి వాయిదా గలదు. కావున సదరు రెస్పాండెంటు ది. 14-3-2024న ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, (లాయరుగారి ద్వారా గానీ కోర్టు పర్మిషన్‌తో) హాజరయి ఆక్షేపనలు తెలియజేసుకొనవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

**ఇట్లు**
**జాస్తి విజయకుమార్,**
**జాస్తి మంగసరోజ,**
**పిటీషనర్స్**
**గాంధీనగర్, విజయవాడ.**
**సెల్ : 94401 57931.**



**In The Court of The Senior Civil Judge : Kavali, A.P.**

**E.P.No. 2 / 2023**

**N.O.S.No.656/2010**

Between :
**N. Soujanya** - D.Hr
Vs
**V.Narayanamma** and others - J.Drs

**Notice**

To
JDR4. **Nagalla Latha @ Tirupathamma,** W/o **Venkateswarlu,**
Mahilock, Plot No.111, Defence Colony, Synikpuri, Secunderabad. అను వారికి

ఈ నెంబరున డి.హెచ్.ఆర్ నీపై ఇ.పి. దాఖలు చేసియున్నందుకు నీ నోటీసు నిమిత్తం నిమిత్తం **తే12-03-2024 దికి** వాయిదా వేయబడి యున్నది. ఆదినము పగలు **10.30 గంటలకు** పై కోర్టు వారి యెదుట మీరు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

**యన్.యస్.కిరణ్ కుమార్**
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది, కావలి.



**DECCAN POLYPACKS LIMITED**

**Regd. Office & Works :** S. No. 142A, IDA Bollaram (Village Road), (Via) Miyapur, Jinnaram Mandal, Sangareddy Dist,-502 325, Telangana, INDIA, Ph : 0091-8458-279577; Fax: 0091-8458-279322, 23310354
E-mail:deccanpoly@gmail.com, Website:www.deccanpoly.com

**EXTRACT OF THE UN-AUDITED STANDALONE FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 31.12.2023**

(Rs. in Lakhs)

| S. No. | Particulars | Quarter Ended | | | Nine Months Ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 31.12.2023 | 30.09.2023 | 31.12.2022 | 31.12.2023 | 31.12.2022 | 31.03.2023 |
| 1. | Total Income from Operations | - | - | - | 2.14 | - | 42.86 |
| 2. | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary items) | -1.63 | -0.73 | -2.17 | -1.97 | -4.72 | 29.57 |
| 3. | Net Proft / (Loss) for the period before tax (after Exceptional and / or Extraordinary items) | -1.63 | -0.73 | -2.17 | -1.97 | -4.72 | 29.57 |
| 4. | Net Profit / (Loss) for the period after Tax (after exceptional/ or Extraordinary items) | -1.63 | -0.73 | -2.17 | -1.97 | -4.72 | 29.57 |
| 5. | Total comprehensive income for the period [ Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive income (after tax)] | -1.63 | -0.73 | -2.17 | -1.97 | -4.72 | 29.57 |
| 6. | Equity Share Capital | 211.50 | 211.50 | 211.50 | 211.50 | 211.50 | 211.50 |
| 7. | Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year | - | - | - | - | - | - |
| 8. | Earnings per Share (of Rs. 10/- each) (for continuing and discontinued operations) | | | | | | |
| | 1. Basic | -0.08 | -0.03 | -0.10 | -0.09 | -0.22 | 1.40 |
| | 2. Diluted | -0.08 | -0.03 | -0.10 | -0.09 | -0.22 | 1.40 |

**Notes:**
1. The above financial results are in compliance with Companies (Indian Accounting Standards) Rule, 2015 as amended and read with SEBI Circular CIR/CFD/FAC/62/2016 dated 05 July, 2016
2. These results were reviewed by the Audit Committee and approved by the Board of Directors in their meeting held on 14.02.224
3. As the company has suspended it's manufacturing operations and has said of its land, building and manufacturing operations and has sold of its land, buildings and manufacturing facilities and in the absence of final action plan / affairs and operations of the Company, The financial statements of the Company have not been prepared on a going concern basis. These financial statements/results have been prepared on a realisable value basis.
4. The previous financial period figures have been regrouped / re-arranged/ re-stated wherever considered necessary

Place: Hyderabad
Date: 14.02.2024

For **Deccan Polypacks Limited**
Sd/-
**D V PRUDVI RAJU**
WHOLE TIME DIRECTOR

# గ్రామీణ బంద్‌కు కార్మిక వర్గం సన్నద్ధం

- ర్యాలీలు, సన్నాహక సమావేశాలు
- 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఈనెల 16న జరగనున్న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌కు కార్మికులు, కర్షకులు, ప్రజలు సన్నద్ధమవుతున్నారు. బుధవారం జిల్లా, మండల కేంద్రాల్లో సమ్మె సన్నాహకంగా ర్యాలీలు, సమావేశాలు జరిగాయి. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరు రాములు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగూరు రాములు మాట్లాడుతూ.. గత తెలంగాణ ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నిధులను దుర్వినియోగం చేసిందని ఆరోపించారు.

అనుభవం లేని కార్మిక మంత్రిని నియమించి కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అలాగే, కేంద్రంలోని ప్రజా, కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వ విధానాలకు నిరసనగా 16న జరగనున్న సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. కోటంరాజు, ఐఎఫ్‌టియు సెంట్రింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సిఐటియు ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో వాస్తు మార్బుల్స్ కంపెనీ హమాలీ గేట్ మీటింగ్ బైరాములగూడలో సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ సమ్మె వివరాలు వెల్లడించారు. ఉప్పల్ పారిశ్రామిక వాడలో సిఐటియు, బిఆర్‌టియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఢిల్లీలో రైతులపై జరిగిన దాడిని ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. టేకులపల్లిలో ఎస్‌కెఎం ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్ మాట్లాడారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో అభివాదం చేస్తున్న సిఐటియు నాయకులు

# యువతకు రాజీవ్ గాంధీ స్ఫూర్తి

- సిఎం రేవంత్‌రెడ్డి
- రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ దేశ యువతకు స్ఫూర్తి అని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సోనియా గాంధీ చేతుల మీదుగా రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లో రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఉన్న స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. యువతలో స్ఫూర్తిని నింపాలనే ఉద్దేశంతో ఈ విగ్రహావిష్కరణ చేపట్టామన్నారు. రాజీవ్‌గాంధీ సేవలు మరువలేమని, దేశ సమగ్రతను కాపాడడంలో ఆయన ప్రాణం అర్పించారని కొనియాడారు. టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. విగ్రహాలను ఏర్పాటు చేసేది వర్థంతి, జయంతికి దండలేసి దండం పెట్టడానికి కాదన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తే అది చూసే వారికి స్ఫూర్తినిస్తుందని చెప్పారు.

ఓ పక్క సచివాలయం, మరోపక్క అమరవీరుల స్థూపం, ట్యాంక్‌బండ్‌పై ఎందరో త్యాగమూర్తుల విగ్రహాలు ఉన్నాయన్నారు. అయితే ఈ ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు ఒక లోటు ఉందని గుర్తించానని, అదే రాజీవ్ గాంధీ విగ్రహం లేకపోవడం అని తెలిపారు. ఈ రోజు ప్రపంచాన్ని గుప్పిట్లో పెట్టుకున్నామంటే మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ తీసుకున్న నిర్ణయాలే ఇందుకు కారణం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ ప్రత్యేక శ్రద్ధ, కృషిని మరువలేమన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సోనియాగాంధీ చేతుల మీదుగా ఆవిష్కరిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు వి.హనుమంతరావు, షబ్బీర్ అలీ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న సిఎం రేవంత్, తదితరులు

## ఇన్‌ఫార్మర్ నెపంతో ఎలక్ట్రీషియన్ హత్య

- ఘటనా స్థలంలో కరపత్రం వదిలి వెళ్లిన మావోయిస్టులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో ఎలక్ట్రీషియన్‌ను మావోయిస్టులు చంపేశారు. రాష్ట్ర సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా బెజ్జీ పోలీస్ స్టేషన్ పరిధిలో దోర్నపాల్ నగర గ్రామపంచాయతీలో ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న పోడియం జోను మంగళవారం రాత్రి హత్యకు గురయ్యాడు. మృతదేహాన్ని గూర్కా సమీపంలో రహదారిపై పడేశారు. పాలమడుగు గ్రామానికి చెందిన పోడియం జోగాను పోలీస్ ఇన్‌ఫార్మర్ అని మావోయిస్టులు ఘటనా స్థలంలో ఒక కరపత్రం వదిలారు. ఇతను 2006 నుంచి జనతా మావోయిస్టు పార్టీని వ్యతిరేకిస్తూ వచ్చాడని పేర్కొన్నారు. సల్వాజుడుంలో ఇతను చురుగ్గా పని చేశాడని మావోయిస్టులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా బీమా పేరుతో సుమారు మూడు లక్షల రూపాయలు ప్రజా ధనాన్ని దోచుకున్నాడని ఆ కరపత్రంలో వెల్లడించారు. ఇతను అందించిన సమాచారం మేరకు పోలీసులు సామాన్య ప్రజలను హింసించడం, జైలుకు పంపించడం, కొట్టడంలాంటివి చేస్తున్నారని, అందుకే అతన్ని మరణ దండన విధించిన పేర్కొన్నారు. బెజ్జీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసు నమోదు చేశారు.

## కంపచెట్లలో పసికందు లభ్యం

- సూర్యాపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని సుల్తాన్‌పూర్‌తండాలో గుర్తు తెలియని వ్యక్తులు కళ్లు తెరవని పసికందును కంపచెట్ల మధ్య వదిలేశారు. పసికందు ఏడుపు విని స్థానికులు గుర్తించి అంగన్వాడి టీచర్ ఉమా, ఆశావర్కర్ శాంతికి తెలియజేశారు. వారు ఐసిడిఎస్ అధికారులకు విషయం చెప్పగా.. జిల్లా వెల్ఫేర్ అధికారి సాయి, హెల్ప్‌లైన్ అధికారి వంశీ వచ్చి పసికందును సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి చికిత్స అందించారు. ఈ ఘటనపై సిడిపిఒ విజయలక్ష్మి మాట్లాడుతూ.. కంప చెట్లలో వదిలేయడం వల్ల పసికందుకు ముళ్లు గుచ్చుకున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఆరోగ్యంగా ఉందని వైద్యులు తెలిపారన్నారు.

# గొంతు నొక్కేస్తున్నారు

- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆరోపణ
- అసెంబ్లీ మీడియా పాయింటు వద్దకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు
- బారికేడ్ల వద్ద ఎమ్మెల్యేల బైఠాయింపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వం కావాలనే తమ గొంతు నొక్కుతోందని, అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కూడా మాట్లాడొద్దా అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభ నుంచి బిఆర్ఎస్ సభ్యులు బుధవారం వాకౌట్ చేసి మీడియా పాయింట్ వద్దకు వెళ్తుండగా పోలీసులు, మార్షల్స్ అడ్డుకున్నారు. పోలీసులు బారికేడ్లు అడ్డుపెట్టారు. సభ జరుగుతున్న సమయంలో మీడియా పాయింట్ వద్దకు వెళ్లేందుకు అనుమతి లేదనడంతో వాగ్వాదం జరిగింది. దాంతో ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కెటిఆర్, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశం నడుస్తుండగా మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు మాట్లాడవద్దనే నిబంధన ఏదీ లేదని, ప్రభుత్వం కావాలనే తమ గొంతు నొక్కుతోందని అన్నారు. ఉత్తర్వులు చూపాలంటూ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తూ అక్కడే బైఠాయించారు. ఎన్ని రోజులైనా మాట్లాడండి అవకాశం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.. కానీ తమకు సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా పాయింట్ వద్ద కూడా మాట్లాడేందుకు అవకాశం లేదా అని ప్రశ్నించారు. ప్రజాపాలనలో నిర్బంధాలుండవని, కంచెలు తొలగిస్తామని మాటలు చెబుతూనే శాసన సభ్యులకు మీడియా పాయింట్ వద్ద మాట్లాడే అవకాశం లేకుండా కంచెలు ఏర్పాటు చేసి, వందలాది మంది పోలీస్‌లు, మార్షల్స్‌తో అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. తాను కూడా శాసన సభ వ్యవహారాల మంత్రిగా పని చేశానని, తనకు మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వడం లేదని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సిఎం చెప్పేదొకటి చేసేదొకటని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. అసెంబ్లీలో సిఎం చెప్పలేని భాషలో మాట్లాడుతున్నారని, రేవంత్ రెడ్డి అనుచిత భాషను ఖండిస్తున్నామన్నారు.

రికార్డుల నుంచి వాటిని తొలగించాలన్నారు. రెండు నెలలోనే కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య స్ఫూర్తి లోపించిందని, ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన అనుచిత భాషను వెంటనే రికార్డుల నుంచి తొలగించాలి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. కడియం ఎక్కడా బడ్జెట్‌కు సంబంధం లేని విషయాలు మాట్లాడలేదన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇష్టమొచ్చిన భాష మాట్లాడుతూ దాన్ని తెలంగాణ భాషగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణకు రాజీవ్ గాంధీకి ఏం సంబంధమని, సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలనే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అక్కడ ఇంతకుముందు కెసిఆర్ ప్రతిపాదించిన తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలన్నారు.

మీడియా పాయింట్ వద్ద బైఠాయించిన బిఆర్ఎస్ నేతలు

## టోలిచౌక్‌లో స్టెమ్ సెల్స్ ల్యాబ్స్ ఏర్పాటు

హైదరాబాద్ : నగరంలోని టోలిచౌక్‌లో 'స్టెమ్ సెల్స్' రీజనరేటివ్, రీసెర్చ్ ల్యాబ్స్ ఇంక్‌ను ఏర్పాటు చేశారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లాంచనంగా ప్రారంభించారు. యుఎస్ కన్సల్టెన్సీ ఆఫ్ అప్లైడ్ రీసెర్చ్, చికాగో, యుఎస్ఎ, స్టెమ్ సెల్స్-రీజెనరేటివ్ అండ్ రీసెర్చ్ ల్యాబ్స్ ఇంక్‌తో సహకార ప్రయత్నాల కింద అత్యాధునిక సౌకర్యాలు, అత్యాధునిక సాంకేతికతలను కలిగి ఉందని యాజమాన్యం తెలిపింది. ఈ ప్రారంభోత్సవానికి ముందు నగరంలో మొదటి అంతర్జాతీయ స్టెమ్ సెల్ కాన్ఫరెన్స్ జరిగింది. హైదరాబాద్‌లో జరిగిన ఈ సదస్సులో యుఎస్ఎ, మిడిల్ ఈస్ట్, సౌదీ అరేబియా, వియత్నాం నుండి జాతీయ, అంతర్జాతీయ వక్తల బందం పాల్గొంది.

## 16 నుంచి అగ్రిటెక్ సౌత్ సదస్సు

హైదరాబాద్ : వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఈ నెల 16 నుంచి అగ్రి టెక్ సౌత్ 2024 సదస్సు నాలుగో ఎడిషన్‌ను నిర్వహిస్తోన్నట్లు ప్రకటించింది. మూడు రోజుల పాటు జరిగే ఎగ్జిబిషన్‌లో వ్యవసాయ రంగంలో సుస్థిరాభివృద్ధి సాధించాలని నిర్దేశించుకుంది. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అగ్రి టెక్ సౌత్ 2024 కోర్ కమిటీ సభ్యులు సి శేఖర్ రెడ్డి, ప్రవీణ్ రావు, అశోక్ రెడ్డి, అనీల్ కుమార్, షేక్ సమీద్దీన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆతిథ్యం ఇస్తున్న ఈ కార్యక్రమం ఫిబ్రవరి 16 నుంచి 18వ తేదీ వరకు ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్శిటీలో జరగనుందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం, తాజా సాంకేతిక పురోగతిని ఏకీకృతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పంట మార్పిడి, సూక్ష్మ నీటి పారుదల, సమీకృత వ్యవసాయ పద్ధతులు, ఈ-నామ్, బీమా, వ్యవసాయ పరికరాలు, పొలం పనుల యాంత్రీకరణ, కోత అనంతర నిర్వహణ, ఏఐ, డ్రోన్స్, డిజిటల్ వ్యవసాయం, వాల్యూ యాడిషన్, న్యూట్రిషన్ తదితర అంశాలను ఈ ఎగ్జిబిషన్లో ప్రదర్శించనున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా 65 మందికి పైగా వక్తలు పాల్గొనడంతో పాటుగా 16 సెషన్లలో వివిధ సదస్సులు ఉంటాయన్నారు. దాదాపు 20వేల మంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న అగ్రి టెక్ సౌత్ 2024 కోర్ కమిటీ సభ్యులు

## ఎనుమాములకు భారీగా మిర్చి

- వరంగల్ మార్కెట్‌లో దేశీరకం మిర్చి క్వింటాలు రూ.39 వేలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరంగల్ (ఏనుమాముల) వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డులో బుధవారం మిర్చి (ఎర్ర బంగారం) పోటెత్తింది. యార్డుకు సుమారు 50 వేలకు పైగా మిర్చి బస్తాలు అమ్మకానికి వచ్చాయి. ఈ సీజన్ ప్రారంభం నుంచి ఇంత పెద్దఎత్తున మిర్చి రావడం ఇదే తొలిసారి కావడంతో వ్యాపారులు, కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. దేశీ రకం మిర్చికి గరిష్టంగా క్వింటా ధర రూ.39 వేలు పలుకగా, తేజ రకం రూ.21 వేలు, వండర్ హాట్ రూ.22 వేలు, యుఎస్341 రూ.20,500, దీపిక రకం మిర్చి క్వింటాకు రూ.22,500 ధర పలికింది. శుక్రవారం దేశవ్యాప్త సమ్మె ఉండటం.. శని, ఆదివారాలు మార్కెట్ యార్డు బంద్ ఉండటం, మేడారం జాతర దగ్గర పడటంతో రైతులు పెద్దఎత్తున తమ పంట ఉత్పత్తులను అమ్మడానికి మార్కెట్‌కు తీసుకొస్తున్నారు.

## సబ్ స్టేషన్‌లో ఆపరేటర్ దారుణ హత్య

- భూతగదాలపై అనుమానం : ఎస్‌పి, సిఐ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్‌లో విద్యుత్ ఆపరేటర్ మంగళవారం రాత్రి హత్యకు గురయ్యారు. విద్యుత్ ఉపకేంద్రం గ్రామాలకు దూరంగా ఉండటంతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన తట్కురి నరేష్ (35) సబ్ స్టేషన్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ రమేష్ అటువైపుగా వెళ్తూ సబ్ స్టేషన్‌లో ఎవరు కనిపించకపోవడంతో లోపలికెళ్లారు. నరేష్ రక్తపు మడుగులో విగతజీవిగా కనిపించారు. వెంటనే ఈ విషయాన్ని కొల్చారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. గుర్తుతెలియని దుండగులు నరేష్ తలపై, మెడపై పదునైన ఆయుధాలతో దాడి జరిగినట్లు గుర్తులు ఉన్నాయి. ఉప్పు లింగాపూర్ గ్రామంలో నరేష్‌కు కొంతకాలంగా భూతగాదాలు ఉన్నట్టు తెలిసింది. ఆ తగాదాల కారణంగానే నరేష్‌ను ఎవరైనా చంపి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసు జాగిలాలను తెప్పించి ఘటనస్థలాన్ని పరిశీలించగా.. జాగిలం కొంగోడు వైపు కొద్ది దూరం వెళ్లి ఆగిపోయింది. సంఘటన స్థలాన్ని మెదక్ డిఎస్‌పి ఫణిందర్, మెదక్ రూరల్ సిఐ కేశవులు, కొల్చారం ఎస్ఐ మొహమ్మద్ గౌస్ పరిశీలించారు. సిఐ కేశవులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


డిప్యూటీ సిఎం భట్టి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలు

## గూడెం బిఆర్ఎస్‌కు భారీ షాక్

- పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు కాంగ్రెస్ గూటికి..

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పలువురు మున్సిపల్ కౌన్సిలర్స్, మహిళా కౌన్సిలర్స్ భర్తలు, నాయకులు బిఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. బుధవారం కొత్తగూడెం మున్సిపాలిటీలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్స్, నాయకులు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎఐసిసి సెక్రటరీ రోహిత్ చౌదరి, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సమక్షంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరు గత అసెంబ్లీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. ఆ పార్టీ గెలుపునకు పనిచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించి అధికారంలోకి రావడం, స్థానికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఓటమి పాలుకావడంతో వారు తిరిగి గతంలో పనిచేసిన కాంగ్రెస్ గూటికి చేరడం చర్చనీయాంశంగా మారింది.

## బంజారాహిల్స్‌లో 'కాటన్ హౌస్' ప్రారంభం

ప్రజాశక్తి - హైదరాబాద్

నగరంలోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లో 'కాటన్ హౌస్'ను ఏర్పాటు చేశారు. దేశంలోనే నాణ్యమైన వస్త్రాలను పంపిణీ చేయాలనే లక్ష్యంతో వినియోగదారుల ప్రశంసలు అందుకోవాలన్న ధృడ సంకల్పంతో 'కాటన్ హౌస్'ను అందుబాటులోకి తెచ్చామని కాటన్ హౌస్ ఫౌండర్ అరుణ గౌడ్ తెలిపారు. దీని ప్రారంభోత్సవానికి దేవనాథ రామానుజ జీయర్ స్వామి జీ, స్వామి, నిజాం రాజవంశీయుడైన నవాబ్ రౌనాక్ యార్ ఖాన్ హాజరయ్యారు. తమ వద్ద బెనారసి, కంజీవరం, కోట, చందేరి చీరలు అందుబాటులో ఉంటాయని అరుణ గౌడ్ తెలిపారు. ప్రజలందరికి తక్కువ ధరలో నాణ్యమైన వస్త్రాలు అందించాలనే లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేశామన్నారు.

# ఒబిసి గుర్తింపునకు ఎదురుచూపులు

- 40 కులాలు కేంద్ర విద్య, ఉపాధి అవకాశాలకు దూరం
- రెండుసార్లు జాతీయ బిసి కమిషన్ విచారణ
- కేంద్ర సోషల్ జస్టిస్ శాఖలో పెండింగ్‌లో ఫైలు
- ఎన్నికల్లోపు పూర్తయ్యేనా?

ప్రజాశక్తి-హైదరాబాద్

భారత స్వాతంత్ర్యపు 75 వసంతాల వజ్రోత్సవాలు పూర్తయిన తరుణంలోనూ దేశంలో 80 కులాలు, రాష్ట్రంలో 40 కులాలకు కేంద్ర ప్రభుత్వ ఒబిసి గుర్తింపు దక్కలేదు. ఆ సామాజిక తరగతుల వారు విద్య, ఉపాధి అవకాశాలకు ఆమడ దూరంలో జీవిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (24), 16 (4) వర్తించకపోవడంతో న్యాయబద్ధంగా రావాల్సిన కేంద్ర ప్రభుత్వ విద్య, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. కేంద్ర ప్రభుత్వ చివరి పార్లమెంట్ సమావేశాలు కావడం ఈ సెషన్‌లోనైనా ఒబిసి బిల్లును కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలుపుతుందా అని 40 కులాలు ఎదురు చూస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టే 6వ, 9వ తరగతి జవహర్ నవోదయ, కేంద్ర సైనిక్ ప్రవేశ పరీక్షలు శనివారంతో పూర్తయ్యాయి. 40 కులాల్లోని విద్యార్థులు ఈ పోటీ పరీక్షలకు హాజరైనప్పటికీ ఒబిసి కుల గుర్తింపు లేక వారి భవిష్యత్ ప్రశ్నార్థకంగా ఉందని ఆ సామాజిక తరగతుల ప్రతినిధులు వాపోతున్నారు.

### ఢిల్లీకి రెండుసార్లు విచారణకు హాజరు

జాతీయ ఒబిసి కమిషన్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని 40 కులాల ప్రతినిధులు హాజరవ్వగా.. రాష్ట్రం నుంచి బిసి కమిషన్ సభ్యులుగా నియమించబడిన తల్లోజీ ఆచారి అధికార హోదాలో విచారణ చేపట్టినప్పటికీ సరైన సమయంలో రిపోర్ట్ అందకపోవడంతో నిలిచిపోయింది. తర్వాత హంసరాజ్ అహీర్ గంగారం జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌గా రెండోసారి విచారణ చేపట్టి పూర్తిస్థాయిలో సోషల్ జస్టిస్ మంత్రిత్వ శాఖకు అందించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి 40 కులాలు ఒబిసి కోసం దరఖాస్తు చేసుకోగా, పాత కులాలైన బుక్క అయ్యవారు, గోత్రాల, బొందిలి, ఆరె మరాఠి, ఆరే, వీర శైవ లింగాయత్‌తో పాటు మరో 5, కొత్తగా బిసి-ఎ జాబితాలో చేర్చిన 13 కులాలు, బిసి-డిలో చేర్చిన 4 కులాలను ఒబిసి జాబితాలో చేర్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. మిగతా 12 కులాలను కోర్టులో కేసులో ఉన్నందున తీర్పు అనంతరం చేర్చే అవకాశాలున్నాయి.

### ఎన్నికల్లో పూర్తయ్యేనా?

దశాబ్ద కాలంగా ఒబిసి జాబితాలో చేర్చేందుకు ఎదురుచూస్తున్న కులాలకు జాతీయ బిసి కమిషన్ పూర్తి విచారణ చేపట్టి కేంద్ర సోషల్ జస్టిస్ మంత్రిత్వ శాఖకు సిఫారసు చేసింది. కేంద్ర క్యాబినెట్ ఆమోదంతో గెజిట్ ప్రకటన కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం స్పందించి 28 కులాలను ఒబిసి జాబితాలో చేర్చి వారి భవిష్యత్‌కు పునాదులు వేయాలని ఆకాంక్షిస్తున్నారు.

### సీడ్ పథకం ద్వారా లబ్ది చేకూర్చాలి

భర్తతో కలిసి శ్రమిస్తున్న బైలు కమ్మర మహిళ

**జాదవ్ శరత్- ఓడ్ కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

కేంద్ర ప్రభుత్వం బిసిఎ జాబితాలోని సంచార కులాలను ఒబిసి జాబితాలో చేర్చి కేంద్రం ప్రవేశపెట్టిన సీడ్ పథకం ద్వారా ఈ కులాలకు లబ్ది చేకూర్చే విధంగా కృషి చేయాలి. దశాబ్ద కాలాలుగా వెనుకబాటుకు గురైన ఈ సామాజిక తరగతులకు క్రిమీలేయర్ విధానంలో కనీస ఆదాయ పరిమితిని పెంచాలి. కేంద్ర ప్రభుత్వ విద్య ఉద్యోగాలలో సైతం ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి.

### విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నాం : గుజ్జెటి వెంకటేష్

**- శ్రీ వైష్ణవ/శ్రీక్షత్రియ రామజోగి అధ్యక్షులు, సిద్దిపేట జిల్లా**

తెలంగాణ రాష్ట్రంలో ఒబిసి సర్టిఫికేట్ లేకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నవోదయ, సైనిక కేంద్రీయ విద్యాలయాల్లో నిర్వహిస్తున్న ఐఐటి, ఐఐఎం వంటి విద్యాసంస్థల్లో మా పిల్లలు అడ్మిషన్‌లు, ఉద్యోగాలు పొందలేక పోతున్నారు. అదేవిధంగా యుపిఎస్‌సి లేదా ఎస్ఎస్‌సి వంటి వాటిలో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అవకాశాలు కోల్పోతున్నాం. అందువల్ల తెలంగాణలో అర్హత కలిగిన కులాలను ఒబిసిలుగా గుర్తించాలని కోరుతున్నాం.

### రెండు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నాం

**తిప్పిరిశెట్టి శ్రీనివాస్- గోత్రాల కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు**

రాష్ట్ర ప్రభుత్వం 2009లో బిసి జాబితాలో చేర్చిన గోత్రాల సామాజిక తరగతికి 2015లో ఒబిసి జాతీయ అధ్యక్షులు ఈశ్వరయ్య అధ్యక్షతన హైదరాబాదులో విచారణ చేపట్టారు. ఇప్పటివరకు మూడుసార్లు విచారణ పేరుతో కాలయాపన చేస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి క్యాబినెట్ ఆమోదంతో ఒబిసి గుర్తింపు ఇవ్వాలి.